# పరలోకం ఉందా?

దేవుని యొక్క ఉనికిని స్థాపించిన తరువాత, "పరలోకం ఉందా?" అనేది తదుపరి ప్రశ్నయైయుంటుంది. ఈ క్రింది తలంపులను ఆలోచించు.

## పరలోకమే లేకుంటే, దేవుడు అర్థరహితమైయుంటాడు

"ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" అనే మేలైన ఫలాల్ని పండించుకొనడంలో దేవుని గ్రంథం ప్రజలకు బోధిస్తుంది (గలతీ. 5:22, 23). అనేక మంది ప్రజలు ఆ తొమ్మిది రకాలైన ఫలాల్ని పండించడానికి పూనుకొన్నారు, అందులో సఫలీకృతులయ్యారు.

పాపులు తిరిగి జన్మించడంవలన సంపూర్ణమైన మార్పు కలిగినవారై ఫలించు క్రైస్తవులుగా రూపొందుతారు. వారిని గూర్చి ఒక మాసపత్రిక వ్యాసంలో స్పష్టంగా చెప్పబడింది: "చీకి పారవేసిన హీచ్ విత్తనాన్ని, అది రూపొందే సువాసనగల పువ్వులతోను తీయ్యని పండ్లతోను పోల్చు."[1] సమర్పించుకున్న క్రైస్తవులచే వెదజల్లబడే సువాసన, యితరులు వారి సహవాసాన్ని కోరేలా చేస్తుంది.

ఏదియెలాగున్నా, మంచి ఫలాలు ఫలించేలా దేవుడు పాపులకు బోధించిన తరువాత, కాలక్రమంలో తప్పనిసరిగా, వారందరు మృతి పొందుతారు. పరలోకమే లేదనుకో, ఆ జనులు మృతులుగానే నిలిచిపోతారు. అలాగైతే వారి సృష్టికర్త తెలివి తక్కువవాడుగా కన్పిస్తాడు. నరులను ఆయన ఎందుకు చేయాలి, శ్రేష్ఠమైన ఫలాలను ఫలించుమని వారికి ఎందుకు బోధించాలి, తరువాత శాశ్వతంగా మృతులుగానే ఎందుకు విడిచిపెట్టాలి? అలాటి దేవుని కంటె జెనరల్ మోటార్స్ యొక్క చట్టాలను అమలులోనికి తెచ్చేవారే ఎక్కువ బుద్ధిగలవారై యుంటారు. ఎందుకంటె, అందమైన శక్తివంతమైన కాడిలాక్‌ను తయారు చేయడానికి ఇంజినీర్లను, నేర్పరియైన పనివారిచేత చేయించి, అది తయారైన తరువాత ఒక (డెట్రోయిట్) నదిలోనికి దాన్ని తోలి ముంచివేయడానికి వారిని పనిలో పెట్టుకోరు!

## పరలోకమే లేకుంటే, దేవుడు నీతిలేనివాడైయుంటాడు

ప్రేమ యొక్క గొప్పతనాన్ని బోధించే దేవుని ప్రజల మధ్య, ప్రభువైన యేసుచేత యిలా చెప్పించాడు: "తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" (యోహాను 15:13). రెండవ ప్రపంచ యుద్ధంలో, అమెరికా సైనికులున్న కందకంలోనికి జర్మనీ వారిచే సజీవమైన గ్రైనేడ్ విసరి వేసినప్పుడు ఈలాటి

ప్రేమ ప్రదర్శింపబడింది. అది ప్రేలక ముందు, ఒక సైనికుడు ఆ గ్రెనేడ్‌మీద పడ్డాడు. అది ప్రేలినప్పుడు, అతడు అక్కడికక్కడే చనిపోయాడు. అయితే తన యిరువైపుల ఉన్న సైనికుల ప్రాణాలను అతడు సజీవంగా నిలిపాడు. పరలోకమే లేదనుకో, ధైర్యవంతుడు స్వార్థరహితుడు ఆ సైనికుడు పొందిన బహుమానమే హంతకుడైన హిట్లర్ కూడా పొందుతాడు, వారిద్దరు శాశ్వతంగా చనిపోయినవారైయుంటారు. ఆలాగున జనులను ఆదరించిన దేవుడు నీతిలేనివాడైయుంటాడు.

## పరలోకమే లేదనుకో, దేవుడు క్రూరుడైయుంటాడు

దేవుడు మానవ హృదయాల్లో "నిత్యత్వాన్ని నిలిపాడు" (ప్రసంగి 3:11). అందును బట్టి, సాధారణమైన ఏ వ్యక్తికూడా శాశ్వతంగా మరణించాలని కోరుకోడు, కాని అంతము లేని ఆనందదాయకమైన "నిత్యజీవానికి కాంక్షిస్తాడు" (తీతు 1:2). అలాటి ఆనంద దాయకమైన భవిష్యత్తుకొరకు, దేవుడు ఒక స్థలాన్ని ఏర్పాటు చేయకున్నట్టయితే, నిత్యత్వాన్ని మానవ హృదయాల్లో నిలిపిన దేవుడు నీచుడైయుంటాడు.

## పరలోకం ఉన్నట్టయితే, నరకం కూడా ఉంది

స్వార్థపరుడుకాని, నీతిలేనివాడుకాని, క్రూరుడుకాని ప్రేమామయుడైన దేవుడు, మన అందరి కంటే, మహా జ్ఞానియైయుండి, కొందరికి "నిత్యాగ్ని"యున్న స్థలం తగినదని ఎరుగును (మత్తయి 25:41). పరలోకం ఎంత వాస్తవమో నరకం అంత వాస్తవం ఎందుకో మనం గ్రహించకపోయినా, దేవుని మంచితనానికి అనేక రుజువులను చూచాం గనుక ఆయనకు మనం తీర్పు తీర్చడానికిగాని, విమర్శించడానికిగాని తెగించం.

మనం రావలసిన అవసరం లేనప్పుడు ఆయన మనలను ఉనికిలోనికి తెచ్చాడు. ఆయన పాపుల పట్ల తన ప్రేమను ప్రదర్శించాడు (రోమా 3:23). అది లోకమంతటికి విస్తరింపజేశాడు (యోహాను 3:16; 1 యోహాను 2:2). ఆయన ప్రేమయైయున్నాడు (1 యోహాను 4:8, 16) మరియు తీర్పు దినమున తప్పు చేయనివాడైయున్నాడు. జనులను నరకానికి పంపాలంటే ఆయన హృదయం నొచ్చుకొంటుంది (యెహెజ్కేలు 33:11).

---

సూచనలు

[1]David Van Biema, "Does Heaven Exist?" *Time* (24 March 1997): 70-78.